Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 99 పేజీలు (Pages): 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 19 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## గతాన్ని మరచి మాట్లాడొద్దు...పాక్‌కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక




**లక్నో :** పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4 వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలి వస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేల కోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## అసహ్యించుకునేలా వైకాపా అసత్యప్రచారాలు

**- ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ - కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడడం సిగ్గుచేటు**
**- చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు - మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి**

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచి వేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగు తోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగు తోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండి పడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని



తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికా రులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టంచేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బతీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే వైసీపీ వ్యవహా రిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## లొంగిపోయేందుకు సిద్ధం

**గరియాబంద్ :** ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున నక్సలైట్లు ఆయుధాలు విడిచి లొంగిపోయిన క్రమంలో గరియాబంద్ జిల్లాలోని ఉదంతి ఏరియా కమిటీ కూడా ఆ బాట పట్టింది. ఇందుకు సంబంధించి తాజాగా ఒక లేఖ విడుదల చేసింది. ఆయుధాలు విడిచిపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ విషయాన్ని గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఛేఖా ధ్రువకరించారు. వారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఉదంతి కమిటి రాసిన లేఖను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకోవడం సానుకూల పరిణామమని, గరియాబంద్ ప్రాంతంలో చురుకుగా ఉన్న అనేక మంది నక్సలైట్లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని మీడియా ద్వారా నిరంతరం విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని ఎస్పీ తెలిపారు. గోబ్రా, సీతానది, శక్తి సారన్‌గఢ్, రాయ్‌గఢ్ ప్రాంతాల్లో చురుకుగా ఉన్న మావోయిస్టులు



వీలైనంత త్వరగా లొంగిపావాలని ఆయన కోరారు. ఏమాత్రం సంకోచం లేకుండా తనను నేరుగా సంప్రదించవచ్చని, ముందుగా లొంగిపోయే నక్సలైట్ల బాధ్యత పూర్తిగా తాము తీసుకుంటామని నిఖిల్ రఛేఖా అన్నారు.

### కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా
## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్య మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేశారు. వచ్చే నెల (నవంబర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఏటా జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్‌లు ఉన్నారు.

## 19 నుంచి 24 వరకు మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

**- ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం**
**- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు హాజరు**

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్‌కు ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. ఇందులో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19-24నడుమ ఆస్ట్రేలియాలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతోపాటు నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 19వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్‌లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యాన న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఆస్ట్రేలియా స్కిల్స్ & ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్‌తో కలిసి TAFE NSW Ultimo క్యాంపస్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు NSW పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. 21వ తేదీన ఉదయం 8.30 గంటలకు పర్రమట్టలో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. 11 గంటలకు వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు న్యూసౌత్ వేల్స్ ఇన్నొవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్, స్కిల్స్, టెరిటరీ



ఎడ్యుకేషన్ మంత్రి స్టీవ్ వాన్‌తో సమావేశమవుతారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ యూనివర్సిటీని సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బ్రిస్బేన్‌లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 3 గంటలకు క్వీన్స్ ల్యాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్ తో భేటీ అవుతారు. 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్, ఎకనమిక్ గ్రోత్ & జాబ్స్ మంత్రి డానీ పియర్సన్‌తో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు యర్రా వ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని సందర్శించి, అనంతరం ట్రెజరీ వైన్స్ ఎస్టేట్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు మెల్ బోర్న్‌లో ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు మెల్ బోర్న్ గ్రాండ్ హయత్ హెూటల్ లో ఏఐబీసీ ఆధ్వర్యాన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్‌ను సందర్శించి స్పోర్ట్స్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. 24వ తేదీ రాత్రి మెల్బోర్న్ నుంచి బయలుదేరి 25వ తేదీ రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.



**యస్ బి ఐ, ఇండియన్ బాంక్ ఇంకా ఇతర బ్యాంకులకు ప్రభుత్వం కేటాయించిన స్థలం E3 N12 జంక్షన్ ప్రాంతం రాజధాని అమరావతిలోని ఉద్దండ్రాయునిపాలెం గ్రామం దగ్గరలో ఉంది,**
**ఫోటో సేకరణ - యస్ ఆర్ ఆర్**

# సంస్కృతాంధ్ర పండితులు జన్నాభట్ల ఇక లేరు - రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



**గుంటూరు, (రాజధాని వార్తలు):** సంస్కృతాంధ్ర పండితులు, రంగస్థల నటులు జన్నాభట్ల లక్ష్మీనారాయణ (65) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందారు. ఈయనకు సతీమణి, ముగ్గురు కుమారులు వున్నారు. ఒక వియ్యంకుడు శ్రీనివాస్ నకరికల్లులో 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో కొనసాగుతున్నారు. కాగా, జన్నాభట్ల ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి వస్తుండగా, నరసరావుపేట సమీపంలో సాయంత్రం 5 గంటలకు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం పలు ఆసుపత్రులకు తీసుకెళ్లినా, ఫలితం లేకపోయింది. రాత్రి 9 గంటల సమయంలో ఆయన కనుమూశారు. స్వస్థలం నూజెండ్లలో శనివారం అంత్యక్రియలు జరిగాయి. ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తామిద్దరం కలిసి భాషాప్రవీణ ఐదేళ్ల కోర్సు పూర్తిచేశామని చెబుతూ, ఆ కళాశాల విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తపరిచారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నరసరావుపేటలోని వివిధ విద్యాసంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా సంస్కృతాంధ్ర పండితులుగా పనిచేసిన జన్నాభట్ల, పౌరోహిత్యంలో క్షణం తీరికలేకుండా కాలం గడుపుతున్నారు. కొంతకాలం ఆయన నాగార్జున విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగానూ పని చేశారు. రంగస్థల నటునిగా వివిధ పాత్రలకు జీవం పోయటం ద్వారా గొప్ప నటునిగా పేరొందారు. పట్టణ కళాకారుల సంఘంలో వివిధ పదవుల్లో అనేకానేక మంది పేద కళాకారులకు ఆయన పింఛన్లు మంజూరు చేయించారంటూ నిమ్మరాజు నివాళులర్పించారు.





## నాగార్జునసాగర్ పర్యటన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు

# "శ్రమించే శ్రామికులకు దీపావళి బోనాంజ" నగర కమీషనర్ వై.ఓ.నందన్, 47 కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ


**నెల్లూరు సిటీ, (రాజధాని వార్తలు):** నెల్లూరు సిటీ 47వ డివిజన్ కామాటి వీధి కృష్ణ మందిరం వద్ద దీపావళి ధమాకా కానుకల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది, స్ట్రీట్ లైట్స్ సిబ్బందికు ప్రత్యేకంగా కంబళీలు, క్రాకర్స్ గిఫ్ట్ బాక్స్‌లు మరియు భోజనాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ మరియు 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మున్సి పల్ సిబ్బందికి స్వయంగా దీపావళి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "పట్టణ పరిశుభ్రత, వీధి దీపాల సంరక్షణలో మున్సిపల్ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తూ నగరాన్ని శుభ్రంగా, సురక్షితంగా ఉంచుతున్నారు. ఇలాంటి సిబ్బంది కృషి అభినందనీయమైంది" అని అన్నారు. కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ, "మున్సిపల్ సిబ్బంది సేవా తత్వాన్ని గుర్తిస్తూ ప్రతి పండుగను ఆనందంగా జరుపుకునేలా మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రజల సేవే మన ధ్యేయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చెంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, కోటపాటి రాజా, దండపాని సురేష్, సెక్రెటరీ దువ్వూరు నరేంద్ర, గిరిధర్, గోవిందరాజులు, జయశంకర్, మహంకాళి వెంకటరమణ, వెంకటేశ్వర్లు (శెట్టి), బిఎల్‌సి పిల్ల ప్రసాద్, ఆర్మాట్ శీను, మేడ శీను, జహూర్ అహ్మద్, రాధ కృష్ణ, సలీం, సుభాని, ప్రసాద్,స్.రాజా, మహంకాళి సురేంద్ర, సుమలత, ఉమేహాని బేగం, జాకీర, శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, కే రమేష్, నారాయణరెడ్డి, మహేష్ ఐటిడిపి జనరల్ సెక్రటరీ విజయ్, శ్రీహరి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం : మంత్రి నారాయణ

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకో వాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. 'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్‌పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరిం చారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉం చుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.

# ఈ నెల 22న అమర వీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి




1900 అక్టోబర్ 22న ఆయన జన్మించారు. 1927 డిసెంబర్ 19న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవించినందుకు ఆంగ్ల పాలకులు ఆయనకు ఉరిశిక్ష విధించారు. ఈయన జీవిత చరిత్ర తెలుసుకోదలచిన వారికి ఈ పుస్తకం Pdf File WhatsApp చేయబడును. ఆసక్తిగల పాఠకులు +91 9440241727 కు సంప్రదించవచ్చు.

# స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్త గుర్తింపు

**శ్రీకాకుళం, (రాజధాని వార్తలు):** స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంద న్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశా మని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరిం చాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్పోర్ట్‌ను ముందుకు తీసుకు వెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సమష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన సాధ్యం : జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరి కార్మికుల నిర్మూలన కోసం ఏర్పడిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం తీసుకున్న చర్యలు, వెట్టిచాకిరి కార్మికులకు కల్పించాల్సిన ఉపాధి, పునరావాస కల్పనకు తీసుకున్న చర్యలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ విజయ్‌కుమారరెడ్డి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఇటుకబట్టీలు, పరిశ్రమలు, వ్యాపార దుకాణాలు, రొయ్యలు, చేపల గుంటలు, రైసుమిల్లులు, హొటళ్ల మొదల్కెన ప్రదేశాల్లో కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేసి వెట్టిచాకిరి బాధితులను గుర్తించాలని, వారికి మెరుగైన ఉపాధి, సంక్షేమం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను, కార్మికులను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి, ఎల్డిఎం మణి శేఖర్, డిఈవో బాలాజీ రావు,ఐటిడిఎ పివో మల్లికార్జున్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎఎస్ఐ వై.శ్రీహరి, కమిటీ సభ్యులు బషీర్, సుదర్శన్, దాసరి పోలయ్య, సత్యవతమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.


# విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు నకిలీ మద్యంపై బార్లలో, మద్యం షాపులలో విస్తృత తనిఖీలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** శ్రీ కమిషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, విజయవాడ వారి ఆదేశాల మేరకు వై. శ్రీనివాస చౌదరి, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, విజయనగరం మరియు బి. శ్రీనాథుడు, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, విజయనగరం జిల్లా మరియు పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆద్వర్యం లో నకిలీ మద్యం పై విజయనగరం జిల్లాలో గల (169) మద్యం షాప్ లలో మరియు (20) బార్‌లలో మరియు పార్వతీపురం మన్యం జిల్లాలో గల (56) మద్యం షాప్‌లలో మరియు (06) బార్‌లలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగినది ఈ తనిఖీలలో డివిజన్‌లో ఎక్కడ నకిలీ మద్యం దాఖలాలు కనిపించలేదు. రాష్ట్రంలో లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాలు, బార్లు మరియు ఇన్ హౌస్ సంస్థల కార్యకలాపాలను అలాగే ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన మరియు నిజమైన మద్యం మాత్రమే విక్రయించబడేలా అమల్లో ఉన్న చర్యలను ప్రభుత్వం సమీక్షించిందిఅయితే, కొన్ని ప్రాంతాలలో నిర్ధారణకు లోనుకాని మరియు అక్రమంగా తయారు చేయబడిన మద్యం ఉత్పత్తి మరియు చలామణి జరుగుతున్నట్లు వస్తున్న పిర్యాదులు మేరకు ఇటువంటి నిర్ధారణ లేని మరియు నకిలీ మద్యం ప్రజా ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా నిలుస్తుందిని తెలిసి గౌరవనీయులైన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు నాణ్యమైన మద్యం అంధించేందుకు "ఏపి ఎక్సైజ్ సురక్ష మొబైలు యాప్" వినియోగదారునికి మరియు షాప్ లైసెన్సు దారుడుకి వేరు వేరుగా ప్రవేశపెట్టడం జరిగినది, దీని ద్వారా వినియోగదారుడు మద్యం బాటిల్ కొనగోలు చేసే ముందు ఈ యాప్ ద్వారా ఆ మద్యం బాటిల్ నాణ్యమైనదా కాదా అని తెలుసుకొనవచ్చు, మరియు ప్రతి షాప్ మరియు బార్ల నందు తేది 16-10-2025 నుండి ప్రతి మద్యం బాటిల్ ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి వినియోగదారునికి అమ్మకాలు జరుగుచున్నవి.



# రామతీర్థం ఆలయ పవిత్రతను కాపాడండి

**- శ్రీ రామలింగేశ్వర ఆలయ పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు - ఆలయ పాలక మండలి అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతం - సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పనపై దృష్టి సారించండి - రామతీర్థం నుంచి నా ఎన్నికల ప్రచారం మొదలు పెట్టాను - ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా - ఆలయ కమిటి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రామతీర్థం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటి ప్రమాణ స్వీకారం సందర్భంగా రామతీర్థం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఆలయ పాలక వర్గ మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటి ఛైర్మెన్ మరియు సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆలయ పాలక మండలి విధులకు సంబంధించి ఆమె వివరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలిగా తన అనుభవాలను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రామతీర్థం ఆలయ పాలకవర్గానికి తెలిపారు. ఆలయ పవిత్రత కాపాడే విషయంలో దేవస్థాన కమిటి ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. కమిటీ సభ్యులు నిస్వార్థంగా సేవా భావంతో ఆలయ అభివృద్ధికి పాటు పడాలని ఆమె ఆదేశించారు. స్వామి వారి ఆస్థుల రక్షణకు ఆలయ కమిటి కృషి చేయాలని కోరారు. తన రాజకీయ ప్రస్థానం రామతీర్థం రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతోనే మొదలైందన్నారు. తన తొలి ఎన్నికల ప్రచారం రామతీర్థం నుంచే ప్రారంభమైన విషయాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. స్వామి అనుగ్రహంతో ఆలయ పాలక మండలి సభ్యులుగా అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతమన్నారు. అర్చకులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాలకు తావివ్వకుండా నిస్వార్థంగా పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆలయ కమిటి సభ్యులకు సూచించారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె గ్రామస్థులను కోరారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి శ్రీ రామలింగేశ్వర స్వామి అంటే ఎంతో భక్తి అని రాజకీయాలలోకి రాకముందు నుంచే ఈ ఆలయ అభివృద్ధిలో విపిఆర్ భాగస్వామ్యం వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సహాయ




సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా రామతీర్థం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం అతిరాల సురేష్ కృష్ణ ఛైర్మెన్‌గా 11 మంది సభ్యులతో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆడపల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, పాశం శ్రీహరి రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, చెముకుల చైతన్య, పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి

**- ఇందుకూరుపేట సి హెచ్ సికి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ అందచేసిన రెడ్డి ల్యాబ్స్ - కోవూరు నియోజకవర్గ అభివృద్ధిలో రెడ్డి ల్యాబ్స్ భాగస్వామ్యం కావాలి - నేను, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చాం - ఎమ్మెల్యే అయ్యాక విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాం - త్వరలో ఉదయగిరి నుంచి ఉచిత కంటి పరీక్షల కోసం విపిఆర్ నేత్ర ప్రారంభించబోతున్నాం - తీరప్రాంత వాసులకు వైద్య సేవలందించే మైపాడు పి హెచ్ సి ని 3 కోట్ల 50 లక్షల సిఎస్ఆర్ ఫండ్స్‌తో ప్రారంభించబోతున్నాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**కోవూరు, (రాజధాని వార్తలు):** ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చామని సంపన్నులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో రెడ్డి ల్యాబ్స్ వారు అందచేసిన ఫిజియోథెరఫి, డెంటల్ ప్రిడియాట్రిక్ తదితర విభాగాలకు సంబంధించి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇందుకూరు పేట ప్రభుత్వ హాస్పిటల్‌కు అత్యాధునిక వైద్య పరికరాలు అందచేసిన రెడ్డి ల్యాబ్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ సహకరించాలని ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యాన్సర్ పరీక్షల గురించి ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో విపిఆర్ నేత్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఉదయగిరి నుంచి ప్రారంభించి తదుపరి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే కళ్ళకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. విపిఆర్ నేత్ర పేరిట నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతమైన మైపాడు పరిసర గ్రామాల మత్స్యకారుల వైద్య సేవల కోసం శిథిలావస్థకు చేరిన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపి వేమిరెడ్డి సహకారంతో 3 కోట్ల 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఇందుకూరు పేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఎమ్మార్వో గోపి కృష్ణ, ఎంపీడీవో నాగేంద్ర బాబు, ఇందుకూరుపేట సిహెచ్సి సూపరింటెండెంట్ సునీల్ కుమార్, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావిళ్ళ వీరేందర్ నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, సూదలగుంట



నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

**- సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్.ఐ సంతోష్ రెడ్డి**

**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** లైసెన్సులు లేకుండా టపాసుల దుకాణాలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై. సంతోష్ రెడ్డి హెచ్చరించారు. బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ కార్యాలయంలో ఎస్సై సంతోష్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించి టపాసుల దుకాణాల దారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. మండల వ్యాప్తంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసేందుకు 25 లైసెన్సులు ఉన్నట్లు గుర్తించామన్నారు. లైసెన్సులు ఉన్నవారు లైలా ఫంక్షన్ హాల్ సమీపంలో అధికారులు సూచించిన ప్రదేశంలోనే విక్రయాలు జరపాలని తెలిపారు. మండలంలో మరి ఎక్కడ టపాసుల విక్రయాలు జరిపేందుకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. లక్కీ డిప్ ద్వారా షాపులకు నెంబర్లను కేటాయిస్తామని చెప్పారు. దామరుమడుగు పంచాయతీలో ఒక షాపుకు




మాత్రమే లైసెన్స్ ఉందని తెలిపారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే యజమానులు ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టపాసుల దుకాణాల నిర్వాహకులు తప్పకుండా అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# జనసేన జిల్లా కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు అరెస్ట్




**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి, వెంకటగిరి జనసేన పిఓసి గూడూరు వెంకటేశ్వర్లు శుక్రవారం ఉదయం 8:30 గంటలకు వెంకటగిరి పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తీసుకెళ్లారు. వెంకటగిరి ఎస్సై ఏడుకొండలు వారి సిబ్బందితో తన ఇంటికి వెళ్లి సోషల్ మీడియా పోస్టింగ్లపై అరెస్టు చేస్తున్నామంటూ తెలిపా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జనసేన నాయకుడు గుడూరు వెంకటేశ్వర్లు మధ్య విభేదాలే అరెస్ట్‌కు కారణమా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పనితీరుపై మీడియా సమావేశంలో వెంకటేశ్వర్లు. జనసేన నాయకుడు గుడూరు వెంకటేశ్వర్లు భార్య, కుమార్తె కామెంట్స్ పోలీసులు ఇంట్లోకి దౌర్జన్యంగా జొరబడి తెలుపు దబా..దబా కొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. మానాన్న స్నానం చేస్తున్నారని చెప్పిన పోలీసులు వినిపించుకోలేదు. దౌర్జన్యంగా మానాన్నను తీసుకెళ్ళారు ఎందుకని ప్రశ్నించిన విచారించాలని తీసు కెళ్ మా తండ్రి పై తప్పుడు కేసులు నమోదు చేశారు అని గూడూరు వెంకటేశ్వర్లు కుమార్తె మాకు ముందుగా సమాచారం తెలియదని అన తెలిపారు.

# సంపాదకీయం

## గాజా శాంతితో పాలస్తీనా ప్రభవించేనా

గాజాలో ఎట్టకేలకు శాంతివీచిక వీస్తోంది. హమాస్ చెరలో (బతికి) ఉన్న ఇజ్రాయెలీలు స్వగృహాలకు చేరుకున్నారు. ఇజ్రాయెల్ సైనిక దళాలు, వైమానిక సేన తమ పాశవిక దాడులను (ప్రస్తుతానికి) నిలిపివేశాయి. క్రూర ముట్టడిలో అల్లాడిపోయిన పాలస్తీనియన్లకు మళ్లీ ఆహారం, ఔషధాలు, ఇతర సహాయ సామగ్రి అందుబాటులోకి రావడం ఆరంభమయింది. ఈ శుభ పరిణామాలకు హర్షించని వివేకశీలురు ఈ ధరిత్రిపై ఎవరుంటారు? అయితే గాజాలో కాల్పుల విరమణ ఒక చిన్న ముందడుగు మాత్రమే అని సమస్త దేశాల ప్రజలకూ తెలుసు. సుస్థిర శాంతికి ఇంకా ఎన్నో అవరోధాలు ఉన్నాయి. కష్టసాధ్యమైన గమ్యమది. ఆ దిశగా ప్రస్థానం చాలా కఠినమైనది. ఈ వాస్తవమూ ప్రపంచ శాంతికాముకులు అందరికీ తెలుసు. గాజాకు శాంతి పునరాగమిస్తున్న వేళ, పాలస్తీనియన్లు - యూదుల మధ్య ఘర్షణపై ముందుచూపుతో వ్యక్తం చేసిన భావాలు, అభిప్రాయాలు ఉన్న రెండు విశిష్ట పుస్తకాలను చదవడం తటస్థించింది. ఆ రెండూ 1980ల్లో ప్రచురితమయ్యాయి. విశాల దృక్పథంతో రాసిన పుస్తకాలవి. పాలస్తీనియన్ల-ఇజ్రాయెలీల ఘర్షణ గురించి నాలుగు దశాబ్దాలకు పూర్వం రచయితలు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకూ ఉపయుక్తమైనవి. వీటిలో మొదటిది దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు జో స్లోవో ఆత్మకథ. స్లోవో 1926లో లిథువేనియాలో జన్మించారు. 1930ల్లో యూరోప్‌లో యూదు వ్యతిరేక దమనకాండ తీవ్రమైనప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాకు వలస పోయి జోహాన్నెస్‌బర్గ్‌లో స్థిరపడింది. 1960ల్లో ప్రవాసానికి వెళ్లేదాకా స్లోవో ఆ నగరంలోనే నివసించారు. వర్ణ వివక్ష పాలన నుంచి విముక్తమైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివచ్చిన స్లోవో కొద్దికాలం నెల్సన్ మండేలా ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. కేన్సర్ వ్యాధితో 1995లో మరణించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం చివరిదశలో ఆయన ఇటలీలో మిత్ర రాజ్యాల తరఫున పోరాడారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా సైనికుడుగా యూరోప్‌లో కొంతకాలం ఉన్నారు. 1946లో సైనిక విధుల నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివస్తూ ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడ ఒక కిబ్బుట్జ్ (సామూహిక జీవన గ్రామం)ను సందర్శించారు. టెల్ అవీవ్‌కు సమీపంలో ఉన్న కిబ్బుట్జ్ సామ్యవాద సమాజ జీవన శైలికి ప్రతిబింబంగా ఉందని స్లోవో అభిప్రాయపడ్డారు. కిబ్బుట్జ్‌లోని ఈ వెలుగునే కాకుండా చీకటి పార్శ్వాన్ని కూడా ఆయన గుర్తించారు. బైబిల్ ఆదేశాలలో ఒకటి ఆ కిబ్బుట్జ్ వాసుల ఆలోచనలను బాగా ప్రభావితం చేస్తోందని స్లోవో రాశారు. పాలస్తీనా భూమిని మళ్లీ స్వాధీనం చేసుకోవడమనేది ప్రతి యూదు మతస్థుడి కర్తవ్యంగా ఉండాలన్నదే ఆ ఆదేశం. ఇరవయో శతాబ్ది పరిస్థితుల్లో ఆ ఆదేశానికి అర్థమేమిటి? పాలస్తీనాలో ఐదు వేల సంవత్సరాలకు పైగా నివసిస్తున్న వారినందరినీ పారద్రోలి ఆ భూమిని యూదు రాజ్యంగా చేసుకోవడమే. అంతిమంగా జరిగింది కూడా ఇదే కదా. నేను చదివిన రెండో పుస్తకంలో కూడా పాలస్తీనా సమస్య గురించి సంక్షిప్త అయితే ప్రభావదాయక వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ పుస్తక రచయిత మెక్సికన్ కవి, నోబెల్ పురస్కార గ్రహీత, మన దేశంలో మెక్సికో రాయబారిగా పనిచేసిన ఆక్టావియో పాజ్. ఉభయ అమెరికా ఖండాలు, పశ్చిమాసియా, భారత్ చరిత్ర, సంస్కృతులపై విలువైన వ్యాసాలు ఉన్న పుస్తకమది. 1960ల్లోను, 1970ల్లోను పాలస్తీనియన్ గెరిల్లాలు ఇజ్రాయెల్ క్రీడాకారులను వధించారు, ఇజ్రాయెల్ పౌర విమానాలను హైజాక్ చేశారు. పాలస్తీనియన్ స్వయం నిర్ణయాధికార హక్కు కోసం పోరాడుతున్న పీఎల్‌ఓ, ఇతర మిలిటెంట్ బృందాలు పాల్పడిన ఈ చర్యలను పాజ్ ఏ మాత్రం సమర్థించలేదు. 'పాలస్తీనియన్లు అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఎటువంటి మినహాయింపు లేకుండా అసహ్యకరమైనవి. వారి విధానాల్లో మతోన్మాదం ఉన్నది. రాజీలేని మొండి వైఖరి లక్ష్యసాధనకు తోడ్పడుతుందా?' అని ప్రశ్నిస్తూ ఆయన ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: 'అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఆమోదయోగ్యమైనవి కాకపోయినప్పటికీ స్వయం నిర్ణయాధికార హక్కుకై వారి డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనది'. ఈ పోరాటంలో ఎవరూ నిర్ణయాత్మక విజయాన్ని సాధించలేరు. యూదులు, పాలస్తీనియన్లు ఇరుగుపొరుగువారుగా ఉండి తీరక తప్పదు' అని పాజ్ స్పష్టం చేశారు. పాజ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న కాలంలో పాలస్తీనా సమస్యకు రెండు దేశాల పరిష్కారం సాధ్యమని ఎవరూ భావించలేదు. 1967లో తాము ఆక్రమించుకున్న ప్రాంతాన్ని వదిలివేసేందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంగీకరించలేదు. 1967కు పూర్వపు సరిహద్దులతోనైనా ఇజ్రాయెల్‌ను గుర్తించేందుకు పీఎల్‌ఓ అంగీకరించడం లేదు. పాలస్తీనియన్ల, ఇజ్రాయెలీల మొండివైఖరి నీతిబాహ్యమైనది, ఆచరణ సాధ్యంకానిదని పాజ్ గర్హించారు. పాలస్తీనా సమస్యకు సైనిక పద్ధతుల్లో ఏ నాటికీ పరిష్కారం లభించదని ఆయన స్పష్టం చేశారు. సుస్థిర శాంతికి, సమన్యాయానికి ప్రాధాన్యమిచ్చే సూత్రబద్ధ రాజకీయ చర్చల ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు. యూదులకు వలే పాలస్తీనియన్లకు కూడా మాతృదేశాన్ని కలిగి ఉండే హక్కు ఉందని పాజ్ కరాఖండీగా చెప్పారు. పాలస్తీనియన్లు, యూదుల మధ్య ఎడతెగని ఘర్షణకు శాశ్వత పరిష్కారం ఏమిటి? తమ సొంత దేశంగా చెప్పుకోగల మాతృభూమిని ఇరువురూ పొందడం మాత్రమేనని పాజ్ నొక్కి చెప్పారు. ఇది సత్యం. ఆ మెక్సికన్ కవి ఈ నిజాన్ని వక్కాణించిన పది సంవత్సరాల తరువాత 1990వ దశకం ప్రథమార్థంలో పీఎల్‌ఓ, ఇజ్రాయెల్ ప్రభుత్వం ఓస్లో ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇజ్రాయెల్ అస్తిత్వ హక్కును పీఎల్‌ఓ గుర్తించగా పాలస్తీనియన్లకు గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని నిర్దిష్ట ప్రాంతాలు భాగంగా ఉండే ఒక దేశం అవసరమని ఇజ్రాయెల్ అంగీకరించింది.

# అమలాపురంలో జర్నలిస్టులు నిరసన





**అమలాపురం, (రాజధాని వార్తలు):** పత్రికా స్వేచ్ఛపై దాడి రాజ్యాంగ ఉల్లంఘనకు వస్తుందని ప్రభుత్వాలు మారినా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని, సాక్షిలో ప్రచురితమైన వార్తలపై పదేపదే జర్నలిస్టును పోలీసులు ప్రశ్నించి నోటీసులు ఇవ్వడం జర్నలిస్ట ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే అవుతుందని అమలాపురంలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. సాక్షి మద్దతుగా ఏపీయూడబ్ల్యూజే, అమలాపురం ప్రింటర్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాలు నాయకులు మద్దతుగా అమలాపురం కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎం ఎన్ వి ప్రసాద్. సీనియర్ పాత్రికేయులు టీకే విశ్వనాథం, నిమ్మకాయల సతీష్ బాబు, పరస సుబ్బారావు మాట్లాడుతూ పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తే ప్రభుత్వం విచారణ జరిపి దానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలే కాని ఆ వార్తలు రాసిన జర్నలిస్టుపై కేసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను చేయడం తగదన్నారు. 'సాక్షి' పత్రికా, ఎడిటర్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడాదని అన్నారు. హైదరాబాదు, నెల్లూరు 'సాక్షి' కార్యాలయాల్లో పోలీసులు సోదాలు, నోటీసులు ఇవ్వడం పట్ల తీవ్రంగా ఖండించారు. భవిష్యత్లో పత్రికలు, జర్నలిస్టుపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కలెక్టరేట్ ఏవో కు కే కాశీ విశ్వేశ్వర రావు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్. కే వెంకటేశ్వరరావు, బీఎస్పీ నియోజవర్గ ఇంచార్జ్ఇంచార్జ పొలమూరి మోహన్ బాబు, ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు దొమ్మేటి వెంకట్, అరిగెల రుద్ర శ్రీనివాసరావు, మాకే శ్రీనివాసరావు, పొట్టు పోతు నాగు, రమేష్, ఉండు ప్రసాద్, విజయ్, మాకే శ్రీనివాసరావు, దుర్గాప్ర సాద్, సురేష్, అబ్బాస్, నల్ల విజయ్, కట్టా మురళి కృష్ణ, భాస్కర్, రత్నం, త్రిమూర్తులు, ఆసు భరత్, మామిడి శెట్టి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత నగరంగా నెల్లూరు

### - 14 వ డివిజన్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించిన విబిఆర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరాన్ని చెత్తరహిత దోమల రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఒక వీధి పరిశుభ్రం కార్యక్రమంలో భాగంగా నగరంలోని స్థానిక 14 డివిజన్లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమం పనులను వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పరిశీలించారు. బుధవారం 16 డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, 15 డివిజన్ టిడిపి నాయకులు గణేశం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి 14 డివిజన్లో వేమిరెడ్డి పర్యటించారు. ఒకరోజు ఒక వీధి పరిశుభ్ర కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించి చాలా చక్కగా చేస్తున్నారని, రోడ్డు మీద ఉన్నగడ్డిని తొలగించడం ,బ్లీచింగ్ చెల్లించడం,దోమల నివారణకు పాగింగ్ చేయించడం, పవర్ స్ప్రే తో మందుని పిచికారి చేయించడం, కాలువల్లో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వేయడం స్తంభాల చుట్టూ చెట్ల చెట్టు మట్టిని తొలగించడం, ట్రాన్స్ఫార్మ్ దగ్గర ఉన్న మట్టిని గాని మళ్ల చెట్లను గాని కరెంట్ ఆపిక్లీన్ చేయడం,చాలా చక్కగా చేస్తున్నారని ప్రతి ఒక్కరు కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఈ విధంగా చేయాలని వేమిరెడ్డి సూచించారు. నెల్లూరు నగరాన్ని దోమలేని నగరంగా చేయాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలని రోడ్డు మీద ఎక్కడా చెత్త వేయకుండా చూడాలని మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉంటారని అని వేమిరెడ్డి అన్నారు. మంత్రివర్యులు నారాయణ నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారని అలాగే నెల్లూరు నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడ్వైజర్ ప్రతాప్ రెడ్డి నగరపాలక సంస్థ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సెక్రటరీలు వర్షిత రాణి, కావ్యాలు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లా బాషా మనవడి పుట్టిన రోజు వేడుకలు





**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు మండలం కొలను కుదురు మైనార్టీ కూటమి నేత అల్లాబాషా మనవడు రెండవ పుట్టినరోజు వేడుకలు గూడూరులోని వనజ కృష్ణ కళ్యాణ మండపంలో ఆడంబరంగా గురువారం నిర్వహించారు బంధు మిత్రులు గ్రామస్తులు ఈ పుట్టినరోజు కార్యక్రమానికి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు చిన్నారి పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సవాల మధ్య విన్నూత్న డెకరేషన్‌లో నిర్వహించడం గమనార్హం. ఈ కార్యక్రమానికి పాలు రాజకీయ నేతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింహపురి మొబిలిటీ షో రూమ్‌ని ప్రారంభించిన చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో సింహపురి మొబిలిటీ షో రూమ్ను చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి, వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్, ఆర్టీవో మొహమ్మద్ మదాని ప్రారంభించారు. వాహనాలను కొనుగోలు చేసిన పలువురికి తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా షోరూం యాజమాని బాదుల్లా వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎలక్ట్రికల్ వాహనాలపై కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుచ్చి పట్టణంలో ఎలక్ట్రికల్ వాహనాల షోరూమ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ ధరకే ఎలక్ట్రికల్ వాహనాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలు వాడడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు అని తెలిపారు. ఒకసారి చార్జింగ్ పెడితే 100 నుంచి 120 కిలో మీటర్లు నడపవచ్చు అని అన్నారు. తక్కువ ధరకే వాహనాలు అందుబాటులో ఉన్నాయని మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం

### - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి - సంపన్నులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చామని సంపన్నులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో రెడ్డి ల్యాబ్స్ వారు అందచేసిన ఫిజియోథెరఫి, డెంటల్ ప్రిడియాట్రిక్ తదితర విభాగాలకు సంబంధించి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇందుకూరు పేట ప్రభుత్వ హాస్పిటల్ కు అత్యాధునిక వైద్య పరికరాలు అందచేసిన రెడ్డి ల్యాబ్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలియ చేసారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ సహకరించాలని ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యాన్సర్ పరీక్షల గురించి ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో విపిఆర్ నేత్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఉదయగిరి నుంచి ప్రారంభించి తదుపరి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే కళ్ళకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. విపిఆర్ నేత్ర పేరిట నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతమైన మైపాడు పరిసర గ్రామాల మత్స్యకారుల వైద్య సేవల కోసం శిథిలావస్థకు చేరిన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపి వేమిరెడ్డి గారి సహకారంతో 3 కోట్ల 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఇందుకూరు పేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఎమ్మార్వో గోపి కృష్ణ, ఎంపీడీవో నాగేంద్ర బాబు, ఇందుకూరుపేట సిహెచ్సి సూపర్ ఇండెంట్ సునీల్ కుమార్, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావిళ్ళ వీరేందర్ నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, సూదలగుంట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్యవిద్య, వైద్యం అందకుండా చేసేందుకే ప్రభుత్వం కుట్ర



**అమలాపురం, (రాజధాని వార్తలు):** బడుగు, బలహీన, మధ్యతరగతి సామాన్య ప్రజలకు వైద్య విద్య, సూపర్ స్పెషాలిటీ వైద్యం అందకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుయ్యబట్టింది.ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేటీ కరణ చేయటాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఉప్ప లగుప్తం మండలం ఎన్.కొత్తపల్లిలో వైఎస్ఆర్సిపి శ్రేణులు శుక్రవారం ప్రారంభించారు. అమలాపురం నియోజకవర్గ వైసీపీ కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉంటే బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందుతుందని, మెడికల్ కళాశాలలలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో సామాన్య ప్రజలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యం ఉచితంగా అందుతుందని నియోజక వర్గ వైసిపి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. వైద్య కళాశాలలు అందుబాటులో ఉంటే ప్రైవేట్ ఆసు పత్రులలో సైతం వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులోకి వస్తుందని శ్రీకాంత్ అన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రతో సామాన్య ప్రజలకు వైద్యం భారంగా మారుతుందని అన్నారు. జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం సామాన్య ప్రజలకు వైద్య విద్య, సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో ఉండాలని జిల్లాకు ఒక వైద్య కళాశాలలను మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర చేసిందని మండిపడ్డారు. ప్రైవేటీ కరణ విరమించే వరకు ఉద్యమం చేపడుతామని శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలకుడు కర్రి పాపరాయుడు, మాజీ ఎంపీ చింతా అనురాధ, జెడ్పీటీసీ గెడ్డం సంపదరావు, మండల పార్టీ అధ్యకుడు బద్రి బాబ్జీ, ఉండ్రు బాబ్జీ, జిన్నూరు బాబీ, జిన్నూరి వెంకటేశ్వర రావు, తోరం గౌతం, కుంచె చిన్ని, బొడ్డు బుజ్జి, మోటూరి సత్యంకాపు, నడింపల్లి వాసురాజు, లంకె సూరిబాబు, సాంబశివరరావు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీలో అడుగు పెట్టిన 10 ఏళ్ల తర్వాత..!



మలయాళీ ముద్దు గుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టి సరిగ్గా దశాబ్ద కాలం పూర్తి చేసుకుంది. సాధారణంగా హీరోయిన్స్ అయిదు పది ఏళ్లకే కనుమరుగు కావడం మనం చూస్తున్నాం. అతి కొద్ది మంది మాత్రమే పదేళ్ల తర్వాత కూడా కొనసాగుతూ వస్తున్నారు. ఆ కొద్ది మంది జాబితాలో ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ చేరింది. మలయాళ ప్రేమమ్ సినిమా విడుదల అయ్యి పదేళ్లు పూర్తి అయింది, ఈ పదేళ్ల కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న అనుపమ ఇంకా కూడా బిజీ బిజీగానే సినిమాలను చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా తనకు దక్కిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్న అనుపమ పరమేశ్వరన్ ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యధిక సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గా నిలిచింది. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలో ఎంట్రీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం చేతిలో మూడు నాలుగు సినిమాలతో బిజీగా ఉంది. విశేషం ఏంటంటే ఈ ఏడాది ఇప్పటికే నాలుగు సినిమాలతో అనుపమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డ్రాగన్ సినిమాతో ఈ ఏడాదిని ఆరంభించిన అనుపమ పరమేశ్వరన్ మంచి పేరును సొంతం చేసుకుంది. ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ అమ్మడు మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకుంది. ఆ సినిమా తమిళ్‌లో రూపొంది తెలుగులో కూడా విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఆ తర్వాత జానకీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాతో వచ్చింది. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలను అనుపమ దక్కించుకుంది. ఆ తర్వాత పరదా, కిష్కిందాపురి సినిమాలతోనూ వచ్చింది. ఈ ఏడాదిలో నాలుగు సినిమాలు చేసిన అనుపమ మరో రెండు సినిమాలతో రాబోతుంది. అనుపమ పరమేశ్వరన్ బ్యాక్ టు బ్యాక్ మూవీస్ అతి త్వరలోనే మలయాళ మూవీ ది పెట్ డిటెక్టివ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా ఫలితంపై మేకర్స్ చాలా కాన్ఫిడెన్స్‌తో కనిపిస్తున్నారు. అంతే కాకుండా సినిమాలో అనుపమ పరమేశ్వరన్ నటనకు మంచి మార్కులు పడుతాయి అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. అనుపమ ముందు బైసన్ అనే మరో భారీ సినిమా ఉంది. తమిళ్‌లో రూపొందిన ఆ సినిమాను ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అనుపమ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాదిలో భారీ బడ్జెట్ సినిమాలు, లేడీ ఓరియంటెడ్ సినిమాలతో అనుపమ రావడం ద్వారా మంచి పేరు సొంతం చేసుకుంది. హీరోయిన్‌గా అనుపమ కి ఈ ఏడాది మంచి పేరును తెచ్చి పెట్టింది. లాక్‌డౌన్ సినిమాతో వచ్చే ఏడాది... వచ్చే ఏడాది ఆరంభంలోనే లాక్‌డౌన్ సినిమాతోనూ వచ్చేందుకు అనుపమ రెడీ అవుతోంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పదేళ్ల తర్వాత ఏడాదికి ఆరు సినిమాలతో రావడం అనేది చాలా పెద్ద విషయంగా చెప్పుకోవచ్చు. సోషల్ మీడియాలో ప్రస్తుతం అనుపమ రికార్డ్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. గత ఏడాది మూడు సినిమాలతో వచ్చిన అనుపమ ఈసారి ఏకంగా ఆరు సినిమాలతో వచ్చింది. వచ్చే ఏడాది కూడా ఇదే స్థాయిలో ఆమె సినిమాలు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడి యొక్క సినిమాల జోరు చూసి చాలా మంది హీరోయిన్స్ ఆశ్చర్యపోతూ ఉంటారని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు అనుపమ ఇదే స్థాయిలో సినిమాలు చేయాలని అభిమానులు, ఆమె సన్నిహితులు కోరుకుంటున్నారు.

# నేనేమీ పర్ఫెక్ట్ కాదు, తప్పులు చేశా! కానీ..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్‌తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్‌పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్‌తో బిజీ అవుతున్నారు. ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నా రీసెంట్‌గా ఎన్డీ టీవీ వరల్డ్ సమ్మిట్ లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్‌తో పాటూ పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్‌లో జరిగిన ప్రతీదీ ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్‌లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్‌లో జరిగే వాటికి తనక్కూడా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నానని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంత. అందుకే పుష్పలో ఐటెం సాంగ్ చేశా ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్‌కు ఓ తరహా పాత్రలే వచ్చేవి. అందుకే ఇమేజ్ మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ ముఖ్యమని భావించిన సమంత తన కెరీర్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లే పాత్రలు చేయాలని కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెం సాంగ్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఐటెం సాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, తన బౌండరీస్ ఏంటో తెలుసుకోవడానికే తాను ఆ సాంగ్‌ను చేశానని ఆమె పేర్కొన్నారు. పట్టించుకోవడం మానేశా తాను సెక్సీగా ఉంటానని తనకే అనిపించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ రూపంలో తనకు ఛాన్స్ రావడంతో దాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని తన లిమిట్స్ ఏంటో తెలుసుకోవాలనుకున్నానని, ఎవరూ ఊహించని విధంగా ఊ అంటావా సాంగ్‌కు నేషనల్ లెవెల్‌లో గుర్తింపు వచ్చిందని సమంత చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను అన్నింటినీ పట్టించుకోవడం మానేశానని చెప్తున్న సమంత, క్రమశిక్షణ, ప్రశాంతతకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ ఆశయాలు ఉండాలని, ఆ ఆశయాలకు ఓ ఉద్దేశం కూడా తోడవ్వాలని సమంత సూచించారు. కాగా సమంత ఆఖరిగా సిటాడెల్‌లో కనిపించారు.

# కోడళ్లపై పెత్తనం చెలాయించను..అక్కినేని అమల



అక్కినేని వారి ఇంట ఇటీవల కాలంలో రెండు పెళ్లిళ్లు జరిగాయి. నాగార్జున ఇద్దరు కుమారులు నాగచైతన్య, అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 2024లో హీరోయిన్ శోభిత దూళిపాళను చైతన్య వివాహం చేసుకోగా... ఈ ఏడాదే ముంబైకి చెందిన వ్యాపారవేత్త జైనబ్ రిడ్జీను అఖిల్ పెళ్లాడారు. దీంతో కొత్త కోడళ్ల రాకతో అక్కినేని వారి ఇల్లు కళకళలాడుతుంది. అయితే మామూలుగా అందరి ఇళ్లలో అత్తా- కోడళ్లు ఎలా ఉంటారో అందరికీ తెలుసు. కానీ, సెలబ్రిటీలు ఎలా ఉంటారు? ఆ రిలేషన్ ఎలా మెయింటేన్ చేస్తారో తెలుసుకోవాలని చాలా మందికి ఉంటుంది. సెలబ్రిటీల ఇంట్లో అత్తా- కోడళ్ల మధ్య బాండింగ్, వాళ్లు అనుసరించే విధానాలు తెలుసుకోవాలని అనుకుంటారు. ఈ క్రమంలోనే కోడళ్లతో తన అనుబంధం గురించి నాగ్ సతీమణి అమల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తన కోడళ్ల గురించి గొప్పగా చెప్పారు. ఆమె కోడళ్లు బంగారం అని అన్నారు. తమ ఇంటికి శోభిత, జైనబ్ రావడంతో తనకు గర్ల్ సర్కిల్ ఏర్పడిందని అమల అన్నారు. వాళ్లు ఎప్పుడూ ఆనందంగా కనిపిస్తారని, వాళ్ల వల్లే జీవితం సరికొత్తగా మారిందని చెప్పారు.

కోడళ్లతో ఉన్నప్పుడు భలే సరదాగా ఉంటుందని, ఇక వాళ్ల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చనని చెప్పారు. అలాగే ఇంట్లో వాళ్లకు ఇవ్వాల్సిన స్పేస్, కావాల్సిన ఫ్రీడమ్ ఉంటాయని, కోడళ్లు ఇలాగే ఉండాలన్న పట్టింపులేమీ తనకు లేవని అమల చెప్పారు. నా కోడళ్లు ఎల్లప్పుడూ నాతోనే ఉండాలన్న నిబంధనలేవీ పెట్టను. వాళ్లు తమతమ రంగాల్లో రాణిస్తున్నారు. అలా వాళ్లు బిజీగానే ఉంటున్నారు. అంతేకానీ నాకు ప్రత్యేకంగా టైమ్ కేటాయించాలని కోరుకోను. ఇలాగే ఉండాలని డిమాండ్ కూడా చేసే అత్తను నేను కాదు. భార్యగానూ ఏనాడు అలాంటి డిమాండ్లు ఏమీ నాకు లేవు. కానీ టైమ్ దొరికినప్పుడు మాత్రం అందరం సరదాగా గడుపుతాం. ఆ కొద్ది సమయాన్ని నేను చాలా ఎంజాయ్ చేస్తాను. అని అమల చెప్పుకొచ్చారు.

# సిద్ధు 'తెలుసు కదా'.. ఓపెనింగ్స్ విషయంలో ఏం జరిగింది?



టాలీవుడ్ యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ రీసెంట్‌గా తెలుసు కదా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా రూపొందిన ఆ సినిమాకు నీరజ కోన దర్శకత్వం వహించారు. తెలుసు కదా చిత్రంతోనే డైరెక్టర్‌గా పరిచయమయ్యారు. శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా యాక్ట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన తెలుసు కదా మూవీ.. అక్టోబర్ 17వ తేదీన దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం.. సినిమా తొలి రోజు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.4.8 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు తెలుస్తోంది. రూ.2 కోట్లకు పైగా నెట్ వసూలు సాధించిందట. దీంతో ఇప్పుడు తెలుసు కదా మూవీ ఓపెనింగ్స్ కోసం సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోందని చెప్పాలి. ఎందుకంటే.. టిల్లు ఫ్రాంచైజీ చిత్రాలతో సిద్ధు వేరే లెవెల్‌లో క్రేజ్ సంపాదించుకున్నారు. స్టార్ బాయ్‌గా మారారు. టైర్-2 హీరోగా ఉన్నారు. ఆ పరంగా చూసుకుంటే.. తెలుసు కదా ఓపెనింగ్స్ తక్కువనే అంతా అంటున్నారు. సాధారణంగా ఏ సినిమా అయినా రిలీజ్ అయ్యాక వచ్చిన టాక్ బట్టి.. వసూళ్లు పెరుగుతాయి. కానీ ముందు ప్రమోషన్స్ వల్ల ఏర్పడిన బజ్ పై ఓపెనింగ్స్ డిపెండ్ అయ్యి ఉంటాయి. ఇప్పుడు ఆ బజ్‌ను క్రియేట్ చేసే విషయంలో తెలుసు కదా మేకర్స్ ఫెయిల్ అయ్యారని అనేక మంది నెటిజన్లు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. నిజానికి సూపర్ హిట్ టిల్లు స్క్వేర్ తర్వాత సిద్ధు జాక్ మూవీ చేయగా.. డిజాస్టర్‌గా మిగిలింది. మేకర్స్‌కు భారీ నష్టాలు తెచ్చిపెట్టింది. దీంతో తెలుసు కదా సినిమాపై సిద్ధు ఫోకస్ పెట్టారు. కానీ ఆయన సహా మేకర్స్.. ఆడియన్స్‌లో అనుకున్న స్థాయిలో బజ్ మాత్రం క్రియేట్ చేయలేకపోయారు. ప్రమోషనల్ కంటెంట్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయారు. ముఖ్యంగా రిలీజ్‌కు ముందు మేకర్స్ విడుదల చేసిన థియేట్రికల్ ట్రైలర్.. అందరి దృష్టిని ఆకర్షించడంలో విఫలమైంది. యూత్‌లో సిద్ధుకు యమా క్రేజ్ ఉన్నా..వారిని కూడా ఆకర్షించలేదు. ట్రైలర్‌లో సినిమాలో బోల్డ్ కాన్సెప్ట్ ఉందని హింట్స్ ఉండడంతో కుటుంబ ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో వివిధ కారణాల వల్ల బజ్ క్రియేట్ అవ్వలేదు. ఇప్పుడు ఓపెనింగ్స్ సాలిడ్‌గా సాధించలేదు.

# సంక్షేమ వసతి గృహాలు మెరుగుపడాలి - వార్డెన్లు మరింత బాధ్యతాయుతంగా పనిచేయండి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**విజయనగరం, (రాజధాని వార్తలు):** సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు మెరుగు పర్చాలని, అన్నిరకాల వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. సంక్షేమాధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. పరిశుభ్ర వాతావరణం, సురక్షిత త్రాగునీరు, మెనూ ప్రకారం రుచికరమైన ఆహార పదార్ధాలు, కనీస వసతులతోపాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేవిధంగా విద్యను అందించాలని సూచించారు. ప్రతీఒక్కరూ శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమం, బిసి సంక్షేమం, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, స్త్రీశిశు సంక్షేమం, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు తదితర శాఖల ఉన్నతాధికారులు, వసతిగృహాల సంక్షేమాధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వసతిగృహాల సంఖ్య, విద్యార్ధులు, హాస్టళ్ల పరిస్థితులు, సమస్యలు, కావాల్సిన వసతులపై శాఖలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో శుభ్రత, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చక్కని ఆహారాన్ని అందించడం, చదువు చెప్పించడంతోపాటు, వారికి కెరీర్ కౌన్సిలింగ్ నిర్వహించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. హాస్టల్ విద్యార్ధులకు ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి ఆరోగ్య తనిఖీలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని చెప్పారు. హాస్టళ్లలో వసతులను మెరుగపర్చాలని, నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడంతోపాటు, స్థానికంగా దాతలు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల సహకారంతో ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ఇతర చిన్నచిన్న వసతులను సమకూర్చాలని సూచించారు. మరుగుదొడ్లు లేనిచోట్ల స్వచ్ఛ భారత్ మిషన్‌కి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఉత్తీర్ణతా శాతం పెంచాలని ఆదేశించారు. సరుకులను వృధా చేయవద్దని, ఏ నెలకి ఎంత అవసరమైతే అంతే తీసుకోవాలని స్పష్టం చేశారు. శిశు గృహ, బాల సదన్‌లు, చిన్నపిల్లల హాస్టళ్లపై మరింత శ్రద్ధ చూపించాలన్నారు. అనాధ పిల్లల పట్ల ఆప్యాయత, అనురాగం ప్రదర్శించాలన్నారు.





సంక్షేమ వసతిగృహాలు, చిల్డ్రన్ హోమ్స్, అంగన్‌వాడీ కేంద్రాలను త్వరలో జిల్లా వ్యాప్తంగా తనిఖీ చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో బాలల సంరక్షణ కమిటి జిల్లా ఛైర్‌పర్సన్ హిమబిందు, డి.ఆర్.ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి వెంకటేశ్వర్రావు, డిబిసిడబ్ల్యూఓ జ్యోతిశ్రీ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి ఆశయ్య, ఐసిడిఎస్ పిడి టి.విమల, డిఈఓ మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష పిఓ డాక్టర్ రామారావు, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సాక్షిపై వేధింపులు తగదు

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** ప్రజల తరపున పోరాడుతున్న సాక్షి గొంతు నొక్కడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో సారి పోలీసులు ద్వారా ప్రయత్నించింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్తీ మద్యంపై సాక్షిలో ప్రచురితమైన వార్తకు సంబంధించి గడిచిన ఐదు రోజుల్లో మూడు సార్లు సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డికి నోటీసులు అందజేయడానికి ఏకంగా హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంకు వెళ్లి మరి నోటీసులు ఇచ్చారు. ఇలా సాక్షి యాజమాన్యంతో పాటు ఎడిటర్ ధనుంజయ రెడ్డిని, సాక్షి సంస్థలో పనిచేస్తున్న విలేకర్లపై ఏపీ ప్రభుత్వం కక్ష కట్టి వ్యవహరిస్తున్న తీరుకు నిరసనలో భాగంగా శుక్రవారం భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో భద్రాచలంకు చెందిన వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి సాక్షితో పాటు ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వార్త సోర్స్ గోప్యతను కాపాడాలని, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని నిరసనలు తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షులు, తెలంగాణ ఐజేయూ కమిటీ సభ్యులు బీ.వీ రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి అకారణంగా వేధింపులకు గురిచేస్తూ సాక్షి కార్యాలయాల్లోకి జొరబడుతూ దౌర్జన్యానికి పాల్పడటాన్ని జర్నలిస్టుల లోకమంతా ఏకగ్రీవంగా ఖండిస్తున్నదని, ఇలాంటి సంఘటనలు పట్టిక స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదని, ఎడిటర్ స్థాయి వ్యక్తిని నిర్బంధించటం, ఆయనపై ఒత్తిడి తీసుకొని రావడం, కేసులు పెట్టడం, నోటీసులకు సంబంధించిన వివరణ ఇచ్చే సమయం కూడా ఇవ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించడం చాలా దారుణం అని, ప్రతి ఒక్క జర్నలిస్ట్ దీనిపై స్పందించి, అందరూ ఐక్యంగా ఎదుర్కోవాలి, పత్రికా స్వేచ్ఛకు ఉన్నటువంటి నిబంధనలు కూడా కాలరాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధనుంజయ రెడ్డి పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసీ, భద్రాచలం సబ్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు సాక్షి జిల్లా బ్యూరో కృష్ణ గోవింద్, భద్రాచలం సాక్షి ఆర్సీ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుద్దుకూరి జ్ఞానేందర్, సత్యానంద్, దిలీప్,దుర్గా ప్రసాద్ రెడ్డి, బొల్లె రాంబాబు, విజయ్, రంజిత్ నాయక్, బండారి మహేష్, కాటా సత్యం, మురళి, రవికుమార్, సాయి కౌశిక్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈశ్వర్, ప్రసాద్ యాదవ్, ప్రేమ్, నాగేశ్వరరావు, జగన్, ప్రదీప్, పాకాల శివ గౌడ్, శేఖర్‌తో పాటు కరకు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







# సీజే గావాయ్‌పై దాడి యత్నానికి నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా



**కొత్తపేట, (రాజధాని వార్తలు):** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి యత్నాన్ని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేట మండలం తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయటం జరిగింది దాడి యత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దాడి వెనుక దాగివున్న పాత్రదారులు, సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు. కార్యక్రమంలో కొత్తపేట మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తోత్తరమూడీ రాము కొత్తపేట మండల ఎంఆర్పిఎస్ ఇన్చార్జ్ కముజు శ్రీనివాసరావు కొత్తపేట ఎమ్మెస్ పి అధ్యక్షులు వంగలపూడి నరేంద్ర కొత్తపేట ఎమ్మార్పీఎస్ ఉప అధ్యక్షులు నవంద్రి వెంకటేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిద్దుల కృపానందం ఉండ్రాజవరపు నాగేశ్వరరావు కుందుర్తి నాగేశ్వరరావు లంక రమేష్ సంఘ నాగరాజు పెదపూడి శీను నుండ్రి పవన్ కుమార్తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన వైసిపి నేత కుంచే రమణారావు

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అమలాపురంలో అనా రోగ్యంతో బాధపడుతున్న బాధితురాలుకి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గుడ్ సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సమకూర్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లికు చెందిన ఎలిపే మోహన్ రావు భార్య ఎలిపే మంగదేవికి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అవసరం ఏర్పడింది.ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉన్న మంగాదేవి సమస్యను పలువురు రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా మంగాదేవికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను ఆమే భర్త మోహన్ రావుకు అందజేశారు. ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను సమకూర్చిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, పందిరి సుబ్బరాజు, నేరేడుమల్లి శ్రీను, ముత్తాబత్తుల గణేష్ ,విప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలకు హాజరైన వేమిరెడ్డి

**కావలి, (రాజధాని వార్తలు):** తన ఆప్తమిత్రుడు సుగుణ కుమార్ రెడ్డి చెల్లెలి కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలకు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం కావలి పట్టణంలోని ఆర్ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూ వరులు భార్గవ మేఘన, వినయ్ కుమార్ రెడ్డి లను వేమిరెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు భార్గవ మేఘన వినయ్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని విజయ భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకల్లో ఆయనతోపాటు పలువురు సహచరులు స్నేహితులు పాల్గొన్నారు.



# హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ సమస్యలపై ఎమ్మెల్యే మంత్రులతో మాట్లాడాలి

## - భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు క్యాంప్ ఆఫీస్ ముందు కార్మికుల ధర్నా





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్రం అన్యాయం జరిగిందని ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా మార్పు తీసుకొస్తామని అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచకపోగా ఉన్న జీతాలను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని గిరిజన కార్మికుల ఆకలి బాధలు మంత్రులకు ముఖ్యమంత్రులకు తెలియజేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పైనే ఉందని సిఐటియు జిల్లా నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు స్పష్టం చేశారు. తగ్గించిన జీతాలను పెంచాలని పాత పద్ధతిలోని జీతాలు చెల్లించాలని గత 35 రోజులుగా హాస్టల్ డైలీ వేస్ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా హాస్టల్ డైలీ వేస్ కార్మికుల జిల్లా నాయకులు హీరా లాల్ అధ్యక్షతన జరిగిన సభలో ఎర్రంశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ గిరిజన ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించే ఐటిడిఏ పరిధిలోని గిరిజన కార్మికుల వేతనాలు తగ్గించడం దుర్మార్గమని వెంకట రామారావు విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లను నిర్వర్తించాలని 72 గంటలపాటు వర్షాన్ని లెక్కచేయకుండా చలిలోనే రోడ్లపైనే నిరసన తెలిపిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గాని ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు గాని స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. గతంలో హాస్టల్ డైలీ వేజ్ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ సైతం ఇచ్చారని గుర్తు చేశారు. 35 రోజులు గడిచిన నేటికీ కార్మికులతో ఏ ఒక్క మంత్రిగాని అధికారులు గానీ చర్చలు జరగకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా గిరిజన ప్రజాప్రతినిధులు స్పందించి కార్మికులకు అండగా నిలవకపోతే గ్రామాలలోకి ప్రజాప్రతినిధులను అడుగు పెట్టనివ్వమని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని గెలిపించండి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** క్రీడల్లో గెలుపోటముల కన్నా క్రీడా స్ఫూర్తి ముఖ్యమని, అంతిమముగా క్రీడా స్ఫూర్తిని గెలిపించాలని పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, సర్పంచ్ కే. పైడిపినాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీ సాయి గౌతమి హై స్కూల్ క్రీడామైదానంలో అండర్ – 14, అండర్ – 17 స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సర్వ సాధారణము అన్నారు. ఓటమికి కుంగి పోవద్దన్నారు. ఓటమి విజయానికి తొలి మెట్టు అన్నారు. ఓటమి ద్వారా నేర్చుకునే పాఠాలు జీవితంలో ఉన్నత స్థాయి లో నిలిచేలా చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ ఎస్.ఎస్. నాయుడు, ఎంపీటీసీ స్వామి నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు











**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని టౌన్ హాలు, శుభం కన్వెన్షన్ హాల్‌లో ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమి గ్రూపుకు సంబంధించి ఎస్ఆర్ జూనియర్ కాలేజీ బాయ్స్, గర్ల్స్ క్యాంపస్‌కు సంబంధించి ప్రైమ్ ఫెస్ట్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజీఎం గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. ఎస్ ఆర్ చైర్మన్ వరదా రెడ్డి ఈ సంస్థను కేవలం 12 మందితో 1974లో స్థాపించారని నేడు తెలంగాణ ఏపీ, తమకు 210 విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. ఎస్ఆర్ యూనివర్సిటీ దేశంలోనే టాప్ టెన్‌లో ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాన్స్ పోటీలు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఎస్సార్ జూనియర్ కాలేజీ జోనల్ ఇంచార్జి శ్రీనివాసులు రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వర్లు. ప్రిన్సిపాల్‌లు భార్గవి. ప్రవీణ. అమర్నాథ్ రెడ్డి. ఎస్ఆర్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సంగం తహసీల్దార్ సోమ్లా నాయక్




**సంగం, (రాజధాని వార్తలు):** కార్యాలయంలో తహసీల్దార్ సోమ్లా నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆయన మరెన్నో పదవులు పొందాలని దీవించారు. మండల ప్రజల హృదయాలను గెలిచిన సోమ్లా నాయక్ ను సాలువ, పూల మాలలతో కార్యాల సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. డిప్యూటీ కలెక్టర్‌గాగా పదోన్నతి పొందిన సోమ్లా నాయక్‌ను చూసి కార్యాలయ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని సేవలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు



**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసివున్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద ఏకాదశిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది నెల్లూరు చిన్న బజారుకు చెందిన న్యూ సాయినాథ్ జువెలరీ అధినేత మకం రత్నంశెట్టి వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు శ్రీ వెంగమాంబ హోటల్ వారు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందజేశారు అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి ఆరోగ్యం ప్రధానం లక్ష్యం

**- ఆ ఇద్దరు నమ్మి మేనిఫెస్టోపై సంతకం పెట్టలే మోదీ**

**- మాజీ మంత్రి కాకాని సంచలన వ్యాఖ్యలు**



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** వైసీపీ కార్యాలయంలో వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మాజీమంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం వేలకోట్లు సంపాదన వ్యక్తులు కరోనా సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆనాడు ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి కల్లారా చూసి ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల తోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆనాడైనా పనిచేశారు. వైసీపీ ప్రభుత్వంలో సుమారు 17 మెడికల్ కళాశాలను తీసుకొచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో పది కాలేజీలు ఉన్నాయి. ఆరోగ్య సేవలో ఐదు హాస్పిటలు పనిచేస్తున్నాయి. రెండు మెడికల్ కళాశాల ప్రారంభం కి సిద్ధంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వ అధికారులు 17 మెడికల్ కళాశాలను 66 వేండ్లు పాటు ప్రైవేటుపరం చేయాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుం దని అన్నారు. కోట ప్రభుత్వం అధికారులకు రావడానికి ఎన్నో హామీలు ఇచ్చారు వాటి పైన దృష్టి పెట్టకుండా చౌకగా భూమి ఎకరా వంద రూపాయలు చొప్పున రూ, 850 ఎకరాల భూమిని వేల కోట్లకి ఖర్చుపెట్టి నిర్మాణం చేపట్టారు వాటిని ప్రైవేటు వ్యక్తులు చేతిలోకి తీసుకెళ్లాలని చూస్తుందని కూటమి ప్రభుత్వమే ఆలోచిస్తుంది. మెడికల్ కాలేజీ ప్రైవేటకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ అన్ని రకాలుగా నిరసనలు, రాస్తారోకులు కార్యక్రమాలు చేపడుతుంది. ప్రైవేట్ మెడికల్ అంశాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్రంలో సుమారు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి సాధిస్తామని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో వైపల్యం చెందింది. రాష్ట్రంలో నకిలీ కల్తీ మద్యం జోరుగా సాగుతుంది అంశాన్ని వైసీపీకి ఎంత కట్టాలని ప్రభుత్వం భావిస్తుంది. గతంలో మద్యం అమ్మకాలపై ప్రభుత్వం క్యూఆర్ కోడ్ పనిచేసింది కానీ కోటమీ ప్రభుత్వం రాగానే క్యూఆర్ కోడ్ తొలగించిందని అన్నారు. ఈ ప్రభుత్వం మాఫియా ప్రభుత్వంగా తయారయింది. ఎవరైనా ప్రతిస్తే దాడులు కేసులు ఇబ్బంది పెట్టడం చేస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం దందా..సీజ్ ద..షిప్ అన్నటువంటి పవన్ కళ్యాణ్ ఎక్కడ...? సమస్యపై పోరాడుతా, ప్రశ్నిస్తా.. అన్న పవన్ కళ్యాణ్ ఎన్నికలు దాకా స్పీడ్ పెంచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ...? రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారం లోనికి తప్పక వస్తుంది, తప్పు చేసిన అధికారులు,నాయకులు నేతలపై చర్యలు తప్పక ఉంటాయి. వెంకటగిరి నియోజవర్గంలో రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి విజయం తధ్యమని అన్నారు.

## టపాకాయల దుకాణాల ప్రదేశాన్ని పరిశీలించిన సీఐ వేమారెడ్డి




**సంగం, (రాజధాని వార్తలు):** టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసుకునే ప్రదేశాన్ని సీఐ వేమారెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సల్మా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు ప్రదేశం అణువుగా ఉందా లేదా అని క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. నిబంధనలకు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మహిళా నేతల మధ్య పొంగూరు రమాదేవి పుట్టిన రోజు వేడుకలు







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి జన్మదిన వేడుకలు నెల్లూరు నగర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. టిడిపి మహిళా కార్యకర్తలు ముఖ్య నేతలు ఆమె జన్మదినం సందర్భంగా ఆలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం రమాదేవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.గత ఎన్నికల్లో పొంగూరు నారాయణ గెలుపులో రమాదేవి కీలకంగా పనిచేశారని మహిళా నేతలు తెలిపారు. ఆమె సహకారంతోనే మంత్రి పొంగూరు నారాయణ రాజకీయాల్లో రాణిస్తున్నారని వెల్లడించారు.

పేదలంటే అభిమానం, కార్యకర్తలు అంటే అమితమైన గౌరవం కలిగిన రమాదేవి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మహిళా నేతలు ఆకాంక్షిం చారు. వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు ఇచ్చే ఆలోచన కూడా రమాదేవిదేనని వారు వెల్లడించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టెంకాయలను కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ. గుంజి వేణు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** బాణాసంచా దుకాణదారులు లైసెన్సు తప్పనిసరిని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరు రూరల్ సిఐ గుంజి వేణు హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయదారులు వారికి ఇచ్చిన అనుమతుల ప్రకారమే అమ్మకాలు నిర్వహించాలని తెలిపారు. తయారీదారులు తప్పనిసరిగా సూచనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతులు పొందిన వారు ముందస్తుగా అమ్మకాలు నిర్వహించరాదని మీకు సూచించిన తేదీలలో మాత్రమే టపాసాలు తెచ్చి అమ్మాలని తెలిపారు. వీటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని సూచించారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688899
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# పిడుగుపాటుతో మరణించిన మస్తానయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బొబ్బేపల్లి



**మనుబోలు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచల మండలం శ్రీకాంత్ కాలనీ నందు పిడుగు పడి మరణించిన కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది శ్రీకాంత్ కాలనీ నందు 17వ తారీకు అనగా గురువారం తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాలకి ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పూరి గుడిసె పై పడి ఆ ఇంట్లో నిద్రిస్తున్న అమ్మట మస్తానయ్య అక్కడికక్కడే మరణించడం తోపాటు మొబైల్ ఫోన్ పగిలిపోవడం స్విచ్ బోర్డులు కాలిపోవడం చంటి బిడ్డ చెవుకి చిన్న దెబ్బ తగలడం జరిగింది ఈ విషయం ఉదయం తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించి మట్టి ఖర్చుల నిమిత్తం ఒక అయిదు వేల రూపాయలను జనసేన పార్టీ నుంచి ఆ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దీంతోపాటు ప్రభుత్వం నుంచి కూడా స్థానిక సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కూడా విషయం తెలియజేయడంతో పాటు ప్రభుత్వం నుంచి కూడా ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరాం కూటమి ప్రభుత్వం పేదల కోసం ఇబ్బందుల్లో ఉన్న వారికి అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు పినిశెట్టి మల్లికార్జున్ సందూరి శ్రీహరి పొట్లూరు సుబ్రహ్మణ్యం మరియు స్థానికులు పాల్గొన్నారు.

# మా ఇంటి స్థలాన్ని కాపాడండి....మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించిన బాధితులు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మా ఇంటి స్థలాన్ని వెనకే వున్న ఓ కుటుంబం ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తుంది. ఇందుకు కొందరు అధికార పార్టీ నేతలు కూడా సహకరిస్తున్నారు కాపాడండి అంటూ మనుబోలు మండలం పిడూరు మిట్ట కాలనికి చెందిన కొరివి శంకరయ్య కుటుంబం ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ను ఆశ్రయించారు. దీంతో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు గురువారం బాధితుడి ఇంటి స్థలాన్ని పరిశీలించి వాస్తవాలపై ఇరుగు పొరుగు వారిని ఆరా తీశారు. అనంతరం తహసీల్దార్, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్లలో పిర్యాధు చేశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి సాల్మన్ రాజు మాట్లాడుతూ 40 ఏళ్లకు ముందే బాధితుడు కొరివి శంకరయ్య పిడూరు మిట్ట కాలనిలో ఇల్లు నిర్మించుకుని 30 ఏళ్లు నివాసం వున్నాడని తెలిపారు.అప్పటి నుంచి ఆ ఇంటికి పన్ను కూడా చెల్లిస్తున్నాడన్నారు. సుమారు పదేళ్ల క్రితం ఇల్లు దెబ్బతినడంతో మరో చోట ఇల్లు కట్టుకుని వుంటున్నాడని పేర్కొన్నారు. ఐదారేళ్ల క్రితం వరకూ పాత ఇంటి వద్ద ఓ అంగడి కూడా వుండేదన్నారు. కాగా ఇటీవల పాత ఇంటి బాత్రూమ్, నీటి కుళాయిలను ప్రక్కనే నివాసముంటున్న మోచర్ల రమణయ్య ధ్వంసం చేయడమే కాకుండా ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఈ ఘటనపై అధికారులు విచారణ చేసి బాధితుడు శంకరయ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కుష్టు వ్యాధి కేసులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నందున, ప్రచారాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికిగాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. ప్రతి గ్రామం, వార్డులో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, అనుమానిత కేసులను వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలను కోరారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు.

వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ కుష్టు రహిత జిల్లా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంనకు సంబంధిం చిన వాల్ పోస్టర్లును డి యం హెచ్ ఓ సుజాత ఇతర అధికారు లతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ సుజాత, జిల్లా టిబి నిర్మలన అధికారి ఖాదర్ వలి, డి ఈ ఓ బాలాజీ రావు, ఐ సి డి యస్ పిడి హేమా సుజన్, సోషల్ వెల్ఫేర్ డి డి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ. 10000 విరాళం

**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** ముమ్మిడివరం మండలం కొత్త లంక గ్రామ వాస్తవ్యులు కాశి బాబాయ్ శ్యామల వారి కుటుంబ సభ్యులు అయినవిల్లి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌నకు విరాళంగా 10,000/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినారు.




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan